## 14

# పరిశుద్ధాత్మ నడిపింపు

## (యోహాను 16)

*“నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును” (12, 13 వచనాలు).*

యేసు వెడలిపోయిన తరువాత పరిశుద్ధాత్మను పంపునట్లు అపొస్తలులతో ఆయన వాగ్దానము చేశాడు. ఆయన అపొస్తలులకు గొప్పదైన సాధ్యమైన అభయమును మాటలతో ఈ వాగ్దానము ఆ విధముగా చేశాడు: “అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్ళిపోవుటవలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్ళనియెడల ఆదరణ కర్త మీయొద్దకు రాడు; నేను వెళ్లినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును” (16:7). పరిశుద్ధాత్మ యేసు దేవత్వము, పరిచర్య, మరణము మరియు పునరుత్థానమును గూర్చి లోకమును ఒప్పింపజేస్తాడని ఆయన అపొస్తలులకు చెప్పియున్నాడు (16:8-11). దేవుని నీతిపరుడైన యేసు సందేశమును తిరస్కరించుటలో పాపమున్నదని మరియు ఆయనను శిక్షించుటలో దుష్టత్వమున్నదని, పరిశద్ధాత్మ లోకమునకు చూపించవలసియుండెను. వారికొరకు సత్యమును తెచ్చిన వానిని తిరస్కరించుటవలన తీర్పు వారిమీద పడిన సంగతి మీద పరిశుద్ధాత్మ స్పష్టముగా కేంద్రీకరిస్తాడు.

ఈ సంభాషణ కొనసాగింపుగా, పరిశుద్ధాత్మ వారిని నడిపించి మరియు వారి పనికి తగిన రాయబారులగుటకు సమర్థులుగా చేస్తాడు. యేసు వారికి సమస్తమును తెలియజేసియుండలేదు, కాని ఆయన తన సత్య మార్గము యొద్ద వారి పాదములను ఉంచాడు. ఆయన రాకడవలన, పరిశుద్ధాత్మ వారికి కావలసిన అదనపు సత్యమును తెలియజేత్తాడు. యేసు మరణము పునరుత్థాము మరియు పెంతెకొస్తు దినము తర్వాత అపొస్తలులు కలిగి ఉండవలనని ప్రభువు కోరిన సంపూర్ణమైన బయల్పాటును వారు గ్రహించగలరు.

ప్రత్యేకముగా, పరిశుద్ధాత్మ వారియొద్దకు వచ్చినప్పుడు ఆయన వారికొరకు ఏమిచేస్తాడు?

### సర్వసత్యములోనికి

పరిశుద్ధాత్మ వారిని “సర్వసత్యములోనికి” నడిపించును. యేసు యిలా చెప్పాడు, “అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును.” గ్రీకు భాషలో “the” అనే ఆర్టికల్ ఇక్కడ ఉపయోగించబడినది, యేసు మరియు పరిశుద్ధాత్మ సత్యమును తెలియజేస్తున్నారు.

పరిశుద్ధాత్మ చేయబోవు సహాయము రెండు దిశలలో ఉండెను, వెనుకకు మరియు

ముందుకు చూచుట. యేసు అపొస్తలులకు బోధించిన సమస్తమును పరిశుద్ధాత్మ వారి జ్ఞప్తికి తెస్తాడు. వారి మనస్సులలోనుండి యేసు వారికి చెప్పిన దేనిని జారిపోకుండునట్లు చేస్తాడు. వారు యేసు యొద్ద ఏమి నేర్చుకొనవలసి ఉండెనో దానిని నేర్చుకొనుటకు సిద్ధముగాలేరు గనుక పరిశుద్ధాత్మ వారికి దానినంతటిని తెలియజేస్తాడు. యేసు వారికి యిలా తెలియజేశాడు. "ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీకు చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (14:26).

అపొస్తలులకు ఈ మాటలు ఎంత భావగర్భితముగా ఉండియుంటాయి! అపొస్తలులకు ఇవ్వబడుచుండిన అధికారమును అవి సూచిస్తాయి. పరిశుద్ధాత్మ అందించిన సందేశమును ప్రసంగించు దూతలైయుండాలి. దానితోపాటు, సంపూర్ణమైన సందేశమును అపొస్తలులు బోధించి మరియు ఉపదేశించవలసియుండెనని ఈ మాటలను వక్కాణించుచుండెను. వారు "సర్వసత్యములోనికి" నడిపించబడవలెను (నొక్కిచెప్పింది నాది) – సంపూర్ణమైన సత్యములోనికి నడిపించబడవలెను. మొదటి శతాబ్దపు సంఘమునకు మరియు అన్ని శతాబ్దాలకు కావలసిన సమస్త సత్యము వారికి బయల్పరచబడును. యూదా తన శ్రోతలను "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన … విశ్వాసము కొరకు పోరాడుమని వేడుకొనుచున్నాడు" (యూదా 3).

## దేవుని చిత్తము ప్రకారము

పరిశుద్ధాత్మ ఏ సిద్ధాంతమును పుట్టించలేదు, కానీ దేవుని చిత్తము ప్రకారము మాట్లాడవలసియుండెను. యేసు ఇలా చెప్పాడు, "ఆయన తనంతట తానేమియు మాట్లాడక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును." ఆత్మ తనను తాను మహిమ పరచుకొనుటకు రావడంలేదు, తనంతట "తాను" మాట్లడుట లేదా ఆయన సొంత పథకమును ఉంచడు. దానికంటె మేలుగా తండ్రి ఏమి చెప్పాలని ఆశించాడో దానినే చెప్తాడు. యేసు విషయములో కూడ యిదే నిజం గనుక పరిశుద్ధాత్మ తనంతట తానే బోధించడు. యేసు తన పరిచర్య ప్రారంభములో యిలా చెప్పాడు, "నా అంతట నేనే ఏమియు చేయలేదు; నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను. నన్ను పంపినవాని చిత్త ప్రకారమే చేయగోరుదును గాని నా యిష్టప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది" (యోహాను 5:30). తండ్రి చిత్తమును నెరవేర్చిన యేసు కార్యమును ఎత్తిపట్టుట మరియు వివరించుట పరిశుద్ధాత్మ పాత్రయైయుండెను.

పరిశుద్ధాత్మ దేనిని కల్పించి బోధించడు. దానికంటే మేలుగా, అపొస్తలులు భరించలేక పోవుటవలన, పరిశుద్ధాత్మ సత్యమును విప్పి విశాల భావంతో మరియు పూర్తి భావమును యేసుకంటె ఎక్కువగా ఎత్తి చూపాలి. లోకమునకు యేసు మరియు పరిశుద్ధాత్మ అందించిన సత్యము అదే సత్యము; ఎలాగైనా, పూర్తి బయల్పాటు చేయుటకు, పరిశుద్ధాత్మ యేసును అనుసరించాడు. సంఘముతో నిలిచియుండుటకు మరియు సత్యమును లోకములో నిలుపుటకు పరిశుద్ధాత్మ పంపబడ్డాడు.

## దేవుని శాశ్వతమైన ఉద్దేశమును ఉంచుకొనుటలో

భవిష్యత్తులో ఏమి ఉండునో దానిని అపొస్తలులకు పరిశుద్ధాత్మ తెలియజేశాడు. యేసు యిలా చెప్పాడు, "రాబోవుదానిని ఆయన మీకు తెలియజేస్తాడు." దేవుని శాశ్వతమైన

ఉద్దేశమును పూర్తిగా తీసుకొచ్చియున్నాడు. దీర్ఘ సంవత్సరములుగా పితరుల మరియు మోషే కాలములలో గొప్ప ప్రణాళికను తెచ్చుటకు దేవుడు పనిచేసియున్నాడు. ఇప్పుడు, కాలము పరిపూర్ణమైనప్పుడు (గలతీయులకు 4:4 చూడుము) మెస్సీయ పాపముకొరకు పరమ శ్రేష్ఠమైన బలిని అన్ని కాలములకు ప్రజలందరికొరకు అర్పించవలసియుండెను. దేవుడు వాస్తవికముగా ఈ విధముగా చెప్పుటకు కడపటి బలి చేయవలసియుండెను, “నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను” (యిర్మీయా 31:34). పాత నిబంధన కాలంలోని ప్రతి బలి యేసు బలిలో దాని నెరవేర్పు ఉంటుంది. కమారుడు ఏమిచేశాడో, పరిశుద్ధాత్మ స్పష్టము చేయుటకు వచ్చుచుండెను, లోకము కొరకు కొనసాగుతున్న దేవుని ప్రణాళిక ప్రకారం ఏమి జరుగుతుందో తెలియజేయుటకు మరియు క్రైస్తవ యుగమంతట యేసు యొక్క ప్రభుత్వమును నిలుపుటకు పరిశుద్ధాత్మ వచ్చుచుండెను.

**ముగింపు**

పరిశుద్ధాత్మ సత్యమును లోకముయెదుట మరియు సంఘము చేతులలో ఉంచుతాడు, అలాగే ముందున్న రోజులలో సంఘమునకు నడిపింపును అందిస్తాడు. సంఘము నిరీక్షించిన మరియు అపేక్షించిన భవిష్యత్తును కూడ పరిశుద్ధాత్మ తెలియజేస్తాడు. సంఘము “నిర్మలమైనదై … వాక్యముచేత ఉదకస్నానము చేసినదై,” సత్యముచే పవిత్రపరచబడవలసియుండెను. ఈ పవిత్రత క్రీస్తును తన్నుతాను అర్పించుకొనుటకు సమర్థునిగా చేయును, కాలము అంతములో, సంఘమును తన మహిమ అంతటితో సమర్పించుకొనును. వాక్యమునకు విధేయులగుట ద్వారా, సంఘము ప్రభువును కలుసుకొనుటకు సిద్ధమవుతుంది, మచ్చలేకుండ లేదా ముడతలేకుండ లేదా అలాంటిది ఏదిలేకుండ, ఆయన వచ్చి సంఘమును తీసుకెళ్ళినప్పుడు పరిశుద్ధముగా మరియు నిందారహితముగా ఉండాలని ఆయన కోరుచున్నాడు (ఎఫెసీయులకు 5:26, 27).

యేసు మాటలు అపొస్తలులను ఎలా ప్రోత్సాహపరచి ఉంటాయో! ఆయన ప్రకటన వారు ఒంటరిగా విడిచిపెట్టబడలేదని వారికి తెలియజేసింది. వారిని సర్వసత్యములోనికి నడి పించుటకు పరిశుద్ధాత్మ పంపబడతాడు యేసు చేసినట్లే అపొస్తలులకు దేవుని వర్తమానము ఎడతెగకుండ తెలియజేస్తూ ఉంటాడు మరియు పరిశుద్ధాత్మ భవిష్యత్తు ఎట్లు ఉండునో వారి కళ్ళను తెరుస్తూ ఉంటాడు. పరిశుద్ధాత్మ రాకకు దేవునికి కృతజ్ఞత చెల్లించుదాము!

---

*“అయితే పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను – యూదయ మనుష్యులారా యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, యిది మీకు తెలియును గాక … యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి ఇదే” (అపొస్తలుల కార్యములు 2:14–16).*

*“తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును; మీ కుమారులను మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవనులు దర్శనములు చూతురు” (యోవేలు 2:28).*